ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -90 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 11 జులై 2025

# టీచర్ బాబు

## కొత్త చెరువు జెడ్పీపాటశాలలో బాబు టీచర్ అవతారం

- స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్
- చంద్రబాబు పాదాలకు నమస్కరించిన లోకేష్
- చంద్రబాబుతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి
- పాఠశాలల్లో మార్పులు తీసుకవచ్చారంటూ
- మంత్రి లోకేష్ ను ప్రశంసించిన ముఖ్యమంత్రి





## ఉద్యోగాలే కాదు..
## రాజకీయాల్లోకి కూడా రండి
### మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌లో చంద్రబాబు

**పుట్టపర్తి,జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రబుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. మిగతాది 2లో...

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

## 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసంమిగతా2లో...



### మరోమారు యశోదాలో చేరిన
## కెసిఆర్

**హైదరాబాద్,జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మాజీ సీ ఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో మిగతాది 2లో...




2లో

## మామిడి రైతులకు కష్టాలే లేవా ?

- చంద్రబాబుపై జగన్ విమర్శలు
- మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ
- నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి

## వెంటాడుతున్న ఏపీ లిక్కర్ స్కాం...

- విజయసాయిరెడ్డికి మళ్లీ నోటీసులు
- జులై 12న విచారణకు రావాలని ఆదేశం
- ఈ కేసులో ఏ5గా ఉన్న విజయసాయి రెడ్డి
- నిధుల మళ్లింపులో కీలక పాత్ర ఉన్నట్లు సిట్ అనుమానం
- తాను కేవలం విజిల్‌బ్లోయర్‌నని చెబుతున్న విజయసాయి
- మనీలాండరింగ్ కోణంలో ఈడీ కూడా దర్యాప్తు

అమరావతి, **జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఏపీ లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. జులై 12వ తేదీన ఉదయం విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన పాత్ర చాలా కీలకంగా ఉందని భావిస్తున్న సిట్, లోతుగా ప్రశ్నించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.మిగతాది 2లో...



## కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ రెడీ

- పవన్ సొంత నిధులతో నిర్మాణం
- లోకేశ్ సంస్కరణలకు ఫలితాలంటూ ట్వీట్


2లో


2లో

## విహారం..విషాదం

- ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో
- నలుగురి దుర్మరణం ఆరుగురికి తీవ్రగాయాలు
- ప్రమాదంలో మూడు నెలల చిన్నారి మృతి
- క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలింపు

# 42శాతం బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణం
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

**హైదరాబాద్‌జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినెట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో మిగతాది 2లో...



# టీచర్ బాబు





(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతోపాటు- బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు-.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు-తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు- ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు

# బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించా మన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

# మామిడి రైతులకు కష్టాలే లేవా ?

● చంద్రబాబుపై జగన్ విమర్శలు

●మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ

●నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి



అమరావతి, **జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు.

### బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

### మీ చర్యలే నష్టాలకు నిదర్శనం

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

### మా పాలనతో పోల్చుకోండి

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### అన్ని పథకాలకూ మంగళం పాడారు

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్ను ముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టుబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# వెంటాడుతున్న ఏపీ లిక్కర్ స్కాం...

## విజయసాయిరెడ్డికి మళ్లీ నోటీసులు

ఈ కేసులో విజయసాయి రెడ్డి ఏ5 నిందితుడిగా ఉన్నారు. అయితే, తాను నిందితుడిని కాదని, కేవలం ఒక "విజిల్‌బ్లోయర్"నని ఆయన వాదిస్తున్నారు. గతంలో ఏప్రిల్ 18న ఒకసారి సిట్ విచారణకు హాజరైన ఆయనను అధికారులు సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించారు. మద్యం విధానం, డిస్టిలరీ కంపెనీలు, నగదు లావాదేవీలకు సంబంధించి కీలక వివరాలు రాబట్టారు. హైదరాబాద్, విజయవాడలో జరిగిన రెండు సమావేశాల్లో తాను పాల్గొన్నట్లు అప్పట్లో ఆయన అంగీకరించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1), మద్యం కంపెనీల నుంచి సుమారు రూ. 50-60 కోట్లు లంచంగా వసూలు చేసి, ఆ నిధులను విజయసాయి రెడ్డి సహా పలువురు ప్రముఖులకు బదిలీ చేసినట్లు సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. హవాలా నెట్‌వర్క్ ద్వారా ఈ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయితే, ఆర్థిక లావాదేవీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని విజయసాయి రెడ్డి చెబుతున్నారు.మరోవైపు, రెండు మద్యం సరఫరా కంపెనీలకు సిఫారసు చేసిన విషయాన్ని, వాటికి ఓ ఫార్మా సంస్థ నుంచి రూ. 100 కోట్ల రుణం ఇప్పించడంలో సహాయం చేశానని విజయసాయి రెడ్డి అంగీకరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీు%) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. 2019-24 మధ్య జరిగిన మద్యం అమ్మకాల్లో అత్యధికంగా నగదు రూపంలోనే లావాదేవీలు జరగడంపై ఈడీ దృష్టి సారించింది.

# కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ రెడీ

## పవన్ సొంత నిధులతో నిర్మాణం

## లోకేశ్ సంస్కరణలకు ఫలితాలంటూ ట్వీట్

అమరావతి, **జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** బడి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుభ్రమైన, ఆరోగ్యకర వాతావరణంలో వండించాలనే ఉద్దేశంతో కడపలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. గత ఏడాది ఆ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి వెళ్లినప్పుడు జిల్లా కలెక్టర్ స్మార్ట్ కిచెన్ ఆలోచన చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన ఎక్స్ వేదికగా వీడియో పోస్టు చేశారు. స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులను అందించినట్లు తెలిపారు. ఇప్పుడు అక్కడి నుంచే 12 పాఠశాలలకు ఆహారం సిద్ధమవుతోందని, పోషక విలువలతో, రుచికరమైన ఆహారాన్ని వండి వార్చే కుక్స్, సహాయకులను నియమించారని చెప్పారు. ఈ కిచెన్ కచ్చితంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను ఆయన ఎక్స్ వేదికగా పవన్ అభినందించారు. అలాగే, సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలిస్తాయని కొనియాడారు.

# విహారం..విషాదం

● ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

● నలుగురి దుర్మరణం ఆరుగురికి తీవ్రగాయాలు

● ప్రమాదంలో మూడు నెలల చిన్నారి మృతి

● క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలింపు

ఓర్వకల్లు, **జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** : విహారయాత్ర ఓ కుటుంబంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు సంబరంగా విహార యాత్రకు వెళ్లి సరదాగా ముగించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా మృత్యు వెంటాడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై సోమయాజులపల్లె-కాల్వబుగ్గ గ్రామాల మధ్యలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఓర్వకల్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. వివరాలు.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన పది మంది కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు విహారయాత్ర వెళ్లారు. యాత్ర ముగించుకొని స్కార్పియో వాహనంలో బయలు దేరారు. కాల్వబుగ్గ సమీపంలో రాగానే నంద్యాల వైపు వెళ్తున్న బండల లోడు ట్రాక్టర్‌ను స్కార్పి యో వాహనం వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ పఠాన్ మున్ని (35), షేక్ కమాల్ బాషా(50) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మైదుకూరు చెందిన మాబుచాన్(50) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గాయాలైన మూడు నెలల చిన్నారి షేక్ నదియా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు షేక్ ఖాదర్‌బీ, షేక్ షరీఫ్ శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కళ్లముందే తమ కూతురు మృతిచెందడంతో రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదంలో షేక్ షరీఫ్, స్కార్పియో డ్రైవర్ శ్రీహరికి తల వెనుక, నుదుటిపై గాయాలయ్యాయి. షేక్ మున్నాకు ఎడమ కన్ను, ముక్కుకు, షేక్ ఖాదర్‌కు ఎడమ చెవిపైన గాయాలయ్యాయి. షేక్ అబ్దుల్ ఖాదర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. షేక్ జానీకి ఎడమ వైపు, నుదుటిపైన గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టడంతో స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ చంద్రబాబునాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్ పరిశీలించారు. ఓర్వకల్లు పోలీసులు అక్కడికి చేరుకొని వెళ్లి వాహనాలకు అంతరాయం లేకుండా క్లియర్ చేసి క్షతగాత్రులను 108, టోల్‌ప్లాజా అంబు లెన్సులో కర్నూలు ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు తెలిపారు.

## పంచాయతీ పురో గతి సూచిక శిక్షణా కార్యక్రమం






**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 10)** బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో గ్రామపంచాయతీల పరిధిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు చేపట్టుటకు గాను కరాచరణ ప్రణాళిక రూపొందుచుటకు బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ సహాయకులు, మండల పరిషత్ లో పని చేయించుకున్న వివిధ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎన్ఆర్డిఏ డైరెక్టర్ నాగేశ్వరావు, హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసులు, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు ఆరోగ్యం ఐ సి డిఎస్ విద్యాశాఖలకు చేపట పడుచుకున్న అభివృద్ధి పనులను నూరు శాతం పూర్తిచేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది అందజేసే పుష్కరాలనకు ఎంపిక చేయుటకు అవసరమైన అన్ని అర్హతలను సాధించాలని అధికారుల బృందానికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వేంపెంట గ్రామంలో తల్లితండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో
# పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ

**పాములపాడు జులై 10 రిపబ్లిక్ న్యూస్:-**
మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆదేశాల మేరకు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన (మెగా పేరెంట్స్ మీటింగ్) తల్లితండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ మాట్లాడుతూ నేటి బాలలే- రేపటి పౌరులు అని వారిని చెడు అలవాట్లకు దగ్గర అవ్వకుండా ప్రతి విద్యార్థికి అవగాహన కలిగించాలని పాఠశాల అభివృద్ధికి,గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆ విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. తల్లితండ్రులు కూడా పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలని



చదువుల విషయంలో ప్రభుత్వం కూడా మనకు అండగా ఉందని ఈఅవకాశాన్ని అందరం సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లపుడు ఉంటుందని,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్-ఎం. రఫీక్ అహ్మద్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం-రమేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ,స్కూల్ చైర్మన్లు సౌశీల్య,సురేష్,వైస్ చైర్మన్లు జనార్ధన్ నాయక్,దాసరి సాలమ్మ,ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటిసంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ)ఆల్ఫ్రెడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బోనపల్లె వినయ్, సుబ్బారావు, రాముడు,వేమా రెడ్డి,జీవన్న,యువరాజు, సిరిగిరి ప్రసాద్,మొలక నాగరాజు, బోనాల భాస్కర్, డీలర్ మధు,దార ప్రసన్న, రత్నాకర్,కిరణ్,శ్రీను,పెద్ద రాజయ్య, సురేష్, స్వాములు, రమేష్, పుల్లయ్య, జనసేన శేషు,దాసరి శ్రీకాంత్, గోకారి, చిరంజీవి నాయక్,మద్దూరు ప్రసాద్,జయన్న, శ్రీధర్,నాగేశ్వర నాయక్, జంబి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# "చదువు ఒక్కటే మార్గం..!"

### -ధర్మాపేట పాఠశాలలో సీఐ. నాగ శేఖర్ సందేశం - విద్యార్థులకు క్రికెట్ కిట్లు పంపిణీ

**కర్నూలు ప్రతినిధి జూలై 10(రిపబ్లిక్ న్యూస్)**
చదువు... క్రమశిక్షణ... కృషి ఇవే భవిష్యత్తును వెలిగించే మూడు దీపాలు అని సీఐ. నాగ శేఖర్ అన్నారు. నగరంలోని ధర్మాపేట మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విద్యార్థులతో మమేకమయ్యారు. వారికి క్రికెట్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా సిఐ నాగ శేఖర్ మాట్లాడుతూ "పాఠశాలనే నిజమైన జీవిత బాటవేసే పునాది. నేనూ ఇలానే చిన్నప్పుడు ప్రభుత్వం పాఠశాలలో చదివినవాడిని. నేటి పిల్లలు కూడా అదే బాటలో నడిచి, క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఎత్తైన శిఖరాలను అధిరోహించవచ్చు. చదువుతో పాటు ప్రవర్తన, ఆచరణ, మర్యాదలు కూడా ఎంతో అవసరం. ఇది మన విలువల్ని, గౌరవాన్ని పెంచుతుంది" అని చెప్పారు.



విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించుకోవాలని, ఇతరులతో పోల్చుకుని న్యూనతాభావంతో ఉండకూడదని సూచించారు. "ప్రతిభ దాగి ఉండొచ్చు కానీ అణగదీయకూడదు. కష్టపడి సాధన చేస్తే ఎంతటి లక్ష్యమైనా చేరవచ్చు" అని ఆయన ధైర్యం నింపారు. చదువుతో పాటు ఆటలు కూడా అవసరం విద్యా జీవితం-balanced ఉండాలన్నారు. పుస్తకాల మధ్యలో కాస్తైనా ఆటలకు స్థానం ఉండాలని సూచించారు. ఆటల ద్వారా అనేక మానవీయ విలువలు టీం స్పిరిట్, ఓర్పు, ఆత్మవిశ్వాసం వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రికెట్ కిట్లు అందజేశారు. విద్యార్థులతో భోజనం మమకారానికి నిదర్శనం పాఠశాలలో విద్యార్థులతో కలసి సీఐ భోజనం చేశారు. చిన్నారుల్లో ఆనందం ఉప్పొంగిపోర్లింది. సీఐతో సంభాషించేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ భారతి బాయ్, ఉపాధ్యాయులు స్రవంతి, సుదర్శన్, స్థానిక బీజేపీ నాయకులు కట్టెల రామాంజనేయులు మిత్ర బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సహకారం విలువైంది






**కర్నూలు ప్రతినిధి జూలై 10(రిపబ్లిక్ న్యూస్)** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేసే చిన్న పొరపాటు పిల్లల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి ఎదుగుదలలో ఇద్దరి సహకారం విలువైదని ఊపిరితిత్తుల వ్యాధుల వైద్య నిపుణులు పి మోక్షేశ్వరుడు తెలిపారు. స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పరిచయ సమావేశం ఘనంగా నిర్వహించారు.తల్లిదండ్రుల పరిచయం తో ప్రారంభమైన సమావేశం, ముందుగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అమ్మకు వందనం ప్రాముఖ్యత, పాఠశాల సాధించినటువంటి ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పాఠశాల అన్వర్ బాషా మాట్లాడుతూతల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పరిచయం పెంచుకుని తమ పిల్లవాడి భవిష్యత్తుపై బాటలు వేసుకోవాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సమావేశానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గతేడాదిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆహ్వానించి అభినందించారు. చివరగా తల్లిదండ్రు లు తరగతి గదులను సందర్శించి తమ తమ పిల్లవాడి అభ్యాసనను ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి పచ్చదనంపై అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, రాధ, ఏడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ

### కప్పట్రాళ్ళ గ్రామంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన.
### ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్
### కప్పట్రాళ్ళ గ్రామంలో మెగా టీచర్స్ పేరెంట్ 2.0 మీటింగ్... విద్యార్థులతో ఆత్మీయ సమావేశం.






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 10)**
డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండ మండలం, కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్ 2.0 మీటింగ్ నిర్వహించారు. ఈగల్ ఐజి ,కర్నూలు జిల్లా ఎస్పీ లు ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశం పై ఐజి , జిల్లా ఎస్పీ లు అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ...మెగా టీచర్స్ పేరెంట్ 2.0 మీటింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ళ గ్రామం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలంటే పిల్లల తోనే సాధ్యమన్నారు.పిల్లల భవిష్యత్తు బాగుండాలని విద్యార్థులతో కలిసి ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడులకు విద్యార్థులు బాగా రావాలన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో. డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్దులు అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామాన్ని ఐజి ఆకే రవికృష్ణ దత్తత తీసుకోవడం కప్పట్రాళ్ళ గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ఈ గల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల విద్యార్దులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం కంటే అంతకు ముందుగానే ఐజి ఆకే రవికృష్ణ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ళ గ్రామంలోని తానా భవనంలో కప్పట్రాళ్ళ రైతులతో పాటు దేవనకొండ మండలంలోని కొన్ని గ్రామాల రైతులకు సేట్రీస్ మరియు నవ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణి చేశారు. గ్రామంలో సే ట్రీస్ ద్వారా నాటిన పండ్ల తోటలను పరిశీలించారు. వ్యవసాయ పరికరాలు అందజేశారు.పొదుపు మహిళలతో మాట్లాడారు. బయో గ్యాస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ , పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి, విశ్రాంత హెడ్ మాస్టర్ రామరాజు, హైస్కూల్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటి రమేష నాయుడు, వ్యవసాయ అధికారి అక్బర్ భాషా, సే ట్రీస్ మేనేజర్ బి నారాయణ , నవ యూత్ అసోసియేషన్ సీఈవో యు నరసింహులు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, గ్రామస్తులు కప్పట్రాళ్ళ మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ ఐ సి రాజు, చింతమాను రవికుమార్, ఈగల్ టీం సిబ్బంది, కప్పట్రాళ్ళ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్దులు ఉన్నారు.

## మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు






**కర్నూలు ప్రతినిధి జులై 10 (రిపబ్లిక్ న్యూస్):** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, చిట్ ఫండ్ మేనేజర్లు మరియు మున్సిపల్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి రోజు భాగంగా కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, మున్సిపల్ అధికారులు, చిట్ ఫండ్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. మీడియేషన్ వల్ల సమయం వృధా కాదు ఎటువంటి డబ్బు ఖర్చు పెట్టాల్సిన పనిలేదు కక్షిదారులకు సరళంగా త్వరగా న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ మెడియేషన్ ద్వారా పరిష్కారమైన కేసులపై అప్పిలుకు ఆస్కారం ఉండదని తెలియజేశారు. అనంతరం మీడియేషన్ పై శిక్షణ పొందిన న్యాయవాది ఉమాదేవి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. మరొక మీడియేషన్ న్యాయవాది ఆశా బాయ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వంలో కక్షి దారులు తమకు అనుకూలమైన రీతిలో పరిష్కారం చేసుకోవచ్చుని తెలిపారు.

# రెండు దుకాణాలకు జరిమానా

**బండి ఆత్మకూరు ,జులై 10, (రిపబ్లిక్ న్యూస్):-**
యువతను మత్తు పదార్థాల నుంచి రక్షించడానికి పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ నిషేధిత పదార్థాలు విక్రయించే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఇందులో భాగంగా గురువారం మండలంలోని సంత జుటూరు గ్రామంలో పోలీసులు కిరాణా దుకాణాలు, చిల్లర కొట్టు బంకుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జూటూరులోని రెండు దుకాణాల్లో గుట్కాలు విక్రయిస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. మత్తు పదార్థాలు,



సంత జూటూరులో తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ బాబు

హానికరమైన పొగాకు, గుట్కా, ఇళ్ళ ముందు కల్లాపి చల్లే హానికరమైన పౌడర్ విక్రయిస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. దుకాణం దారులు అలాంటి హానికరమైన విక్రయాలు జరపడం మానుకోవాలని సూచించారు. సంత జూటూరులో ఏఎస్ఐ బాబు ఈగల్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టడం జరిగిందని చెప్పారు.

## విద్యార్థుల బంగారు భవితకు ఎన్డీయే ప్రభుత్వ భరోసా

### : - ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి -బండి ఆత్మకూరులో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం

**బండి ఆత్మకూరు, జులై 10, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రంలోని విద్యార్థుల బంగారు భవితకు ఎన్డీఏ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యా రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులే ఇందుకు నిదర్శనమన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా చర్చించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని




పేర్కొన్నారు.అందుకు అనుగుణంగానే మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాణ్యమైన విద్య, యూనిఫాం, పుస్తకాలు, సన్న బియ్యంతో రోజుకో మెనుతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారు అనే విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సైతం అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లకు సీట్లు లేవు అని చెప్పే రోజులు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్, తహసిల్దార్ పద్మావతి, ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ వేణి, ఎంఈఓలు యశోద, మోహన్ రెడ్డి, టిడిపి మండల ఇన్చార్జ్ ముమ్మడి కృష్ణారెడ్డి,నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ సంధ్య,లక్ష్మిరెడ్డి, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పలు శాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండలంలో గొప్పగా ఆత్మీయ సదస్సులి

శాంతిపురం :జూలై 10 (రిపబ్లిక్ న్యూస్)కుప్పం నియోజకవర్గ గుడిపల్లి మండలంపేదశెట్టిపల్లి గ్రామం నందు ప్రభుత్వ ఆజ్ఞ అనుసారం గల జడ్పీ హైస్కూల్లో విద్యాశాఖ మంత్రి గౌరవ లోకేష్ బాబు ఆదేశాల ప్రకారం తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులకు అతి వైభవంగా క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు ,సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శెట్టిపల్లి సర్పంచ్ ఎల్లప్ప హాజరయ్యారు వారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ వారి వారి సలహాలను ఇవ్వాలని కోరారు ఉపాధ్యాయుల కర్తవ్యం తల్లితండ్రుల బాధ్యతలను క్షుణ్ణముగా అర్థమయ్యే విధంగా అందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక వందనాలు తెలియజేసుకున్నారు

# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి ..

## తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి ... -మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి . ఐ ఏ ఎస్











**ఉమ్మడి అనంతపురం జిల్లా, ప్రతినిధి, జులై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలిగి, ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని రాష్ట్ర ఆర్థిక, వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ తెలిపారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటీఎం) లో మంత్రి, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ప్రభుత్వం విధానాలతో విద్యా వ్యవస్థ పటిష్టం**
**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

ముందుగా మంత్రి కేశవ్ గురు పౌర్ణమి రోజున గురువులందరికి నమస్సుమాంజలులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ... విద్య వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి విద్యార్థులు ప్రయోజకులు కావాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవచ్చునని సూచించారు. ఇప్పటినుండే కష్టపడి ఇష్టపడి చదవాలని చదువుతో పాటు మానవతా విలువలను కూడా పెంపొందించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు బాటకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చి విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల ప్రగతి పథంలో తీసుకెళ్ళే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన సంస్కరణలతో అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం ద్వారా ఒక విద్యార్థికి ఒక సంవత్సరానికి రూ.94 వేల రూపాయలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. అలాగే పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగానన్నారు. గత 30 సంవత్సరాల కాలంగా ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరిస్తున్నారని,ఉరవకొండ ప్రజలు రుణం తీర్చుకునే విధంగా సేవలందిస్తానని మంత్రి తెలిపారు. ప్రపంచం ఉరవకొండ వైపు చూసే విధంగా విద్యార్థులు విద్యాభ్యాసం చేసి మంచి లక్ష్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు మహనీయుల చరిత్ర గురించి కూడా తెలుసుకోవాలని సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కష్టాలను అధిగమించినప్పుడే సత్ఫలితాలు సాధించవచ్చునని మంత్రి విద్యార్థులకు సూచించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఏఎస్**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యా వికాసం కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్య కమిటీలు, ప్రజా ప్రతినిధులు అధికారులు, పూర్వపు విద్యార్థులు ,దాతలు స్థానికులు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఉన్నతమైన సంకల్పంతో ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఈసారి ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఈ ఆత్మీయ సమావేశాలను ఒకే సమయానికి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అందరి సహకారంతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గిన్నిస్ బుక్ రికార్డులకెక్కి సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా లో 2 లక్షల 70 వేల మంది దాకా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుతున్నారని, రాష్ట్రంలో మన జిల్లా రెండవ స్థానంలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదువుకునే విధంగా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా దురవాట్లకు దూరంగా ఉంచి వారిని మంచి విద్యా బోధనలు నేర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గ్రహించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నదని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాలలో చేర్పించాలన్నారు. ఒక పండుగ వాతావరణంలో గురువారం పిటిఎం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే విద్య పట్ల ఆసక్తిని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలం మొదలైనందున ఒక బాధ్యతగా పిల్లలందరూ వాళ్ల ఇంటి వద్ద ఒక మొక్కని నాటి దానిని సంరక్షించాలని తెలిపారు. జిల్లాకు గ్రీన్ ఎనర్జీ కార్యక్రమంలో పేరు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తాను ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో సుమారు 2. 1/2 కోట్ల మంది భాగస్వాములయ్యారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం ఎంతో గొప్ప కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ పథకాలపై అవగాహన నాటిక ప్రదర్శన, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలపై సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వంటి కాళ్లపై నిలబడి అనంత మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

**అనంతపురం, కార్పోరేషన్, జులై 10 ( రిపబ్లిక్ న్యూస్ )** :నగరంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కారం చేయాలని, గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట వంటి కాళ్ల మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, గోపాల్ మాట్లాడుతూ ... మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. అనంతరం పాలకులు, నాయకులు మారుతున్నా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర ధరలు రోజు రోజుకు పెరిగిపోతూ ... అమ్మపోతే అడవి, కొనపోతే కొరివి అన్నట్లు ప్రభుత్వాలు పేద, బడుగు, బలహీన వర్గాల నడ్డి విరుస్తోందన్నారు. కానీ చాలీచాలని జీవితాలతో బ్రతుకీడుస్తుంటే, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన చెందారు. జీవో నెంబర్,



36 అదే రకంగా 16.15, ఈ రెండు జీవోలు కూడా కార్మికులకు వేతనాలు పెంచాలని తెలియజేస్తున్నా ప్రభుత్వం వాటి ప్రకారం వేతనాలు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దశాబ్దాల తరబడి పని చేసి, 60 సంవత్సరాలు వచ్చిన తర్వాత, రిటైర్మెంట్ పేరుతో ఇంటికి పంపుతున్నారే తప్ప, ఎలాంటి రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని ఆవేదన చెందుతున్నారు. గత 17 రోజుల సమ్మె కాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్, 75 వేల రూపాయలు, సర్వీసును బట్టి పెంచుతామని హామీ ఇచ్చి కూడా అమలు చేయలేదన్నారు. చనిపోయిన,అనారోగ్యం పాలైన వారి కుటుంబాలలోని ఒకరి వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 62 సంవత్సరాలకు కార్మికుల ఉద్యోగ సర్వీస్ లను పెంచాలన్నారు. చనిపోయిన వారికి 15000 నుండి 20,000 వేల రూపాయలను అంత్యక్రియలకు వారి కుటుంబ పెద్దలకు అందజేయాలన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల నుండి ఏడు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు నిరసన తెలిపిన కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు ఓబులపతి,మురళి, కోశాధికారి పోతులయ్య, సుబ్బిరెడ్డి,రవికిరణ్,గౌస్, లోక్నాథ్, శివన్న,లక్ష్మి, వెంకటేశ్వరమ్మ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పి - 4 మోడల్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి...**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఏఎస్**





**అనంతపురం, కలెక్టరేట్ , జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించి వ్యాధులను ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల కార్యదర్శిలతో స్వర్ణాంధ్ర పి4, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ సీజనల్ వ్యాధుల జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డెంగు డయోరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్త దినపత్రికల్లో వచ్చే వార్తలపై ఆయా శాఖల అధికారులు స్పందించి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వే పై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నందున మార్గదర్శకాలకు అనుగుణంగా కుటుంబాల ఎంపికను వీలైనంత త్వరగా గుర్తించి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు హిట్ అండ్ రన్ చట్టం యొక్క ప్రాధాన్యత పై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రహదారి భద్రత విధానమును పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జవాబు దారి తనంతో బాధితులకు న్యాయం మరియు బాధ్యతారహిత డ్రైవింగ్ ను నిరోధించడం వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు వస్తాయి

**గత ఐదేళ్లలో నాశనమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ గాడిలో పెట్టారు**

**మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పండుగ వాతావరణంలో సాగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమం**

**సహపంక్తి భోజనాలు, విద్యార్థులతో ముచ్చట్లు, హామీలు, సెల్ఫీలతో సందడిగా గడిపిన ఎమ్మెల్యే**








**అనంతపురం,, జులై 10 ( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు-ఉపాధ్యాయులు మధ్య మంచి సమాచారం సంబంధాలు ఉండాలని, అందుకోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయల మున్సిపల్ హై స్కూల్, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి వారి మార్కులను ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులకు మార్కులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. వచ్చే ఏడాదికి పిల్లలు మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులను కూడా అందజేశారు. వాటి ఉద్దేశం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల చేత తల్లుల పాదాలకు పుష్పాలు సమర్పించి పాదాభివందనం చేయించారు. శ్రీ కృష్ణదేవరాయ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ను సొంత ఖర్చులతో నిర్మిస్తామని హామీతో పాటు జూనియర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ కావాలని కోరగా కచ్చితంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాంపౌండ్ వాల్ లేదని చెప్పగా.. ఇందుకోసం నిధులు తెస్తామని చెప్పారు. ప్రతి పాఠశాలలో సైనింగ్ స్టార్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మెగా పీటీఎం కార్యక్రమం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. గత ఐదేళ్లలో విద్యావ్యవస్థ నాశనమైందని దీనిని ఛాలెంజింగ్ గా తీసుకొని మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారన్నారు. ఏడాది కాలంలోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు పాఠశాలల్లోనూ, విద్యా బోధనా విధానంలో కూడా మార్పులు వచ్చాయన్నారు. గతంలో విద్యార్థులు చదువుకునే పుస్తకం వద్ద నుంచి తినే పదార్థం వరకు అన్నింటి మీద జగన్ ఫోటోలు కనిపించేవన్నారు. పబ్లిసిటీ పిచ్చితో విద్యార్థులను ఇబ్బందులు పెట్టారన్నారు. కానీ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీదుగా విద్యా కానుక కిట్లు అందజేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎవరి ఫోటోలు లేకుండా పుస్తకాలు ఇతర సామాగ్రి అందజేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి సన్న బియ్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని ఏడు ప్రాథమిక పాఠశాలలను అప్ గ్రేడ్ చేసినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం పాఠశాల ప్రారంభమైన రోజే ఇవ్వడంపై ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలకు ఉన్న అందరికీ ఈ డబ్బు అందిందన్న ఆనందం కనిపిస్తోందన్నారు. ఇది వారి పిల్లల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం పరిస్థితులను చూస్తే రెండు మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమాలలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి4 పథకంలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యం అవ్వాలి.

## ఉత్తర అమెరికా సంఘం ఆధ్వర్యంలో జరిగిన 24 వ తానా సభల్లో పాల్గొన్న తంగిరాల సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

చంద్రబాబు విజన్ 2020 ను అందిపుచ్చుకున్న మీరు అందరూ ఈరోజు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉంటూ జన్మభూమి మీద మమకారాన్ని చూపిస్తూ పుట్టిన గ్రామ అభివృద్ధికి మీరు చేస్తున్న సహాయాలు అభినందనీయం ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు సమయంలో విదేశాల్లో ఉన్న మీరు ఇక్కడ ఉన్న కఠినమైన నియమ నిబంధనలు అనుసరి స్తూ తెలిపిన సంఘీభావం మాలాంటి వారికి స్ఫూర్తిని ఇచ్చింది. తెలుగువారు అందరూ అభివృద్ధి చెందాలని విదేశాల్లో ఉన్న యువకులు తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పంతో 2013 లో ప్రారంభించిన ఈ తానా సంస్థ గత 12 ఏళ్లలో చేసిన కార్యక్రమాలు అభినందనీయం. ముఖ్యంగా మా నియోజకవర్గంలో కరోనా సమయంలో అనేక గ్రామాల్లో తానా సభ్యులు సొంత నిధుల తో కూరగాయలు పంపిణీ చేశారు. 2016 లో బసవతార కం క్యాన్సర్ ఆసుపత్రి వాళ్ళతో కలిసి తానా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2k ర్యాలీ అనంతరం నిర్వహించిన హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 2021 ఆగస్టు 31 న నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ నందు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ చేశారు. 2024 ఫిబ్రవరి లో తానా ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించారు. అంతే కాదు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ, రైతులకు పంటలు కాపాడుకునేందుకు ఉచితంగా పట్టాల పంపిణీ, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ల పంపిణీ ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు తానా వారి ఆధ్వర్యంలో మా నియోజక వర్గంలో నిర్వహించిన ప్రతి ఒక్క తానా తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృత్తతలు

4 వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు దగ్గర నుండి విధ్వంసమైన రాష్ట్రాన్ని సరిదిద్దుతూ ప్రజలకి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేయడానికి అలుపెరగ కుండా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు చంద్రబాబు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ గ్రామాలను అభివృద్ధి చేసే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేశారు. నేడు %p4 పథకం ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారు వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనమీద ఉంది. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానిం చిన తానా సభ్యులకు అందరికీ పేరుపేరున ధన్యవాదాలు.

## ఘనముగా భక్తి శ్రద్ధలతో

# గురు పౌర్ణమి(వ్యాస పూర్ణిమ)







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

గురువును త్రిమూర్తుల స్వరూపంగా భావిస్తూ నిర్వహించుకునే వేడుక 'గురు పౌర్ణమి'ని తెలుగు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ ఏడాది గురు పౌర్ణమి గురువారం రోజున రావడం ప్రత్యేక విశేషంగా భక్తులు భావిస్తున్నా రు. ఈసందర్భంగా నందిగామలో ని రామలింగేశ్వరనగర్ లో సాయిబాబా మందిరంలో ఆలయ అర్చకులు ఘనంగా బాబాకి అభిషేకం పూజార్చనలు చేసి పుష్పాలతో అలంకరించి ముస్తాబు చేశారు. భక్తులు బాబాను చూడగానే ఆనందంతో పరవశించిపోయారు. ఆయాప్రాంతాల్లోని షిరిడీ సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గురు పౌర్ణమిని వ్యాస పౌర్ణమిగానూ పేర్కొంటారు. ఇదేరోజున వేదవ్యాస మహర్షి జన్మతిథి కావడంతో, వ్యాస భగవానుడిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఆలయాల కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం లు ఏర్పాటు చేసి గురు పౌర్ణమిని ఘనంగా చేశారు.

## వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో, గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూస్వామివారి సన్నిధిలో పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణ చేసే సంప్రదాయం ఈ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకతను ఇస్తుంది. భక్తుల నమ్మకాన్ని, శ్రద్ధను మరింతగా పెంచేలా దేవస్థాన అభివృద్ధికి నేను పూర్తి సహకారం అందిస్తాను అని అన్నారు. తిరుమలగిరి పర్వతం ధర్మపథంగా మారే విధంగా అవసరమైన సౌకర్యాలను, మార్గాల అభివృద్ధిని చేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో మన ప్రాంతం శాంతి, ఐక్యత, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు." ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ సమీక్ష సమావేశంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

గురువారం రోజు పశు సంవర్ధక శాఖ సమీక్ష సమావేశం. ఈ సమావేశమునకు శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని నియోజక వర్గ స్థాయిలో పశుసంవర్ధక శాఖ యొక్క పురోగతీ సమీక్షించినారు ఈ సమీక్షంలో భాగంగా స్థానిక శాసన సభ్యుల వారు మాట్లాడుతూ భారతదేశం నందు వికసిత భారత 2047 అలాగే ఆంధ్రప్రదేశ్ నందు స్వర్ణాంధ్ర 2047 అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి సి వి ఏ పి 2047 కార్యక్రమం నందు రాబోయే కాలంలో పురోగతికి అవకాశం ఉన్న రంగాలలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలకు ప్రత్యేక మైన స్థానం ఉన్నదని అందులో ముఖ్యంగా పశువులు ఉత్పత్తులైన పాలు మాంసము గుడ్లు ఉత్పత్తిని 15 శాతానికి పెంచి పురోగతిని అభివృద్ధి సాధించాలని ఈ 15% అభివృద్ధి సాధించడానికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేయుట పశు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలాగా తగిన చర్యలు తీసుకునేలాగా అలాగే గ్రామాల్లోనూ పసువు కు దానా గడ్డి పెంపకం కేంద్రాల ప్రారంభించి తక్కువ ధరకు దానా గడ్డిని తప్పనిసరిగా అందించేలాగా కొన్ని ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు రావాలని డిపార్ట్మెంట్ వారికి సూచించి ఉన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ భవాని ప్రసాద్ ఏడి గారు నియోజక వర్గంలో ఉన్న పశు వైద్యులు అందరూ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా షిర్డీ సాయిబాబా మందిరంలో దేవినేని ఉమా ప్రత్యేక పూజలు







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

విజయవాడ (గొల్లపూడి) గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలోని షిర్డీ సాయిబాబా మందిరంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన సాయిబాబాను దర్శించుకొని, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువు ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానం, శాంతి, సౌభాగ్యాలను తెచ్చిపెడతాయని, ఈ పవిత్రమైన రోజున సాయిబాబా ఆశీర్వాదంతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్థానిక టీడీపీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా మందిరంలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించాయి. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, "గురు పౌర్ణమి అనేది ఆధ్యాత్మిక జీవనంలో గురువు పాత్రను స్మరించుకొనే పవిత్రమైన సందర్భం. షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సమృద్ధిగా, శాంతియుతంగా జీవించాలని కోరుకుంటున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమం స్థానిక భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

# ఉపాధ్యాయుల తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు





**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 10, (రిపబ్లిక్ న్యూస్)**

కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం. శ్రీరాంపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, ఈరోజు ఉపాధ్యాయుల తల్లితండ్రులు ఆత్మీయ సమావేశం ప్రధాన ఉపాధ్యాయులు. రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మన పాఠశాలలో ఈరోజు ఆత్మీయ సమావేశం, ముఖ్య ఉద్దేశం పిల్లలు యొక్క తల్లితండ్రులు వారి బంగారు భవిష్యత్తు కోసం ప్రతిరోజు క్రమ తప్పకుండా బడికి పంపాలని ఆయన అన్నారు అలాగే కార్పొరేటు స్కూలు తీటుగా ప్రతి నెలలో ఇలాంటి ఆత్మీయ సమావేశం నిర్వహించి మీ పిల్లలు యొక్క విధి విధానాల కోసం అడిగి తెలుసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని సూచించారు. పిల్లలకి చదువు పైన అవగాహన కలగాలి అంటే. ముందుగా ఉపాధ్యాయులకు గౌరవం క్రమశిక్షణ ఉన్నప్పుడే ఆ విద్యార్థి విద్యార్థినీలు ఉన్నతమైన శిఖరాలకి చేరుకుంటారని ఆయన అన్నారు. మీ పిల్లలు పట్ల ప్రతిరోజు ప్రోగ్రెస్ కార్డ్ పై ఉపాధ్యాయులు ఇచ్చే హెూం మార్కులను పరిశీలించవలసిన బాధ్యత మీ పైన ఉందని ఆయన అన్నారు అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తల్లితండ్రులకు పెట్టడం జరిగింది. మధ్యాహ్నం మిడ్ డే మీల్స్ పట్ల ఎటువంటి నాణ్యత లేకపోయినా వెంటనే తెలియపరచాలని ఆయన అన్నారు . తదుపరి తల్లిదండ్రులకు క్రీడారంగం నిర్వహించి మ్యూజిక్ సైర్స్ ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్, మనుమల ఏసుబాబు నాగలక్ష్మి, వయసు స్కూల్ చైర్మన్, శ్రీను, అనిత, గ్రామ సర్పంచు రావి రమేష్, పంచాయతీ కార్యదర్శి, సోమేశ్వరరావు, జనసేన యువ నాయకుడు, పీర్ల శివాజీ, టిడిపి నాయకుడు, నాగళ్ళ రాజు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు యూత్ సభ్యులు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పాములపాడు మండలంలోని, అన్ని ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలలో, కాలేజీలలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ సమ్మేళనం




**పాములపాడు జులై 10 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో, ఏపీ మోడల్ స్కూల్ లో, వివేకానంద విద్యా విహార్ హై స్కూల్లో, వేంపెంట ఎస్టి ప్రాథమిక పాఠశాలలో, అన్ని ప్రభుత్వ- ప్రైవేట్ పాఠశాలలలో, ప్రిన్సిపాల్ ల, హెచ్ఎం ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల (మెగా పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్) సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా తహసిల్దార్-జి. సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంఈఓ-2 సుభాషిణి దేవి, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, ఆర్ఎస్సార్. గోపాల్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్-జి. సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్-వి. ఎం. వెంకటేశ్వర్లు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్- రాజ్యలక్ష్మి, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, ఎంఈఓ-2-సుభాషిని దేవి, వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఆర్ ఎస్ ఆర్. గోపాల్, కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు నరసన్న గౌడ్ లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థితల్లి బ్యాంకు అకౌంట్లో రూ. 15000/- (పదహేను వేల రూపాయలు) ఈ రోజు జమ అవుతాయన్నారు. అదేవిధంగా కళాశాలలలో, పాఠశాలలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్స్, నోట్బుక్స్, బ్యాగులు, మరియు పూర్తి మెటీరియల్ ఉచితంగా అందజేస్తూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారం భోజన సదుపాయం కల్పించడం జరుగుతున్నది అన్నారు. పైన చెప్పిన వన్నీ ఈ కళాశాలలలో, పాఠశాలలలో అమలు జరుగుతుండడం వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వక్తలు చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహిళలకు, పురుషులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు 'బహుమతులు' అందచేయడం జరిగింది. అలాగే కాలేజీలలో, పాఠశాలలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల, తల్లిదండ్రులతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, జూనియర్ కళాశాలలో, ఆవరణంలో మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోయడం జరిగింది. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అతిథులకు, మీడియా మిత్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన తల్లులకు వారి పిల్లలు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. చాలా ఆనందకరమైన వాతావరణంలో చాలా సంతోషంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై. దానమయ్య, ఎన్ఆర్ఈజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ, ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, పిఈటి-కే. సాయి కృష్ణ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పిఈటి- కళ్యాణి, కళాశాల చైర్మన్ నరసన్న గౌడ్, కళాశాల వైస్ చైర్మన్ విశ్వేశ్వర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఏ. హేమలత (తెలుగు), డీకే. ఈశ్వర్ (ఫిజిక్స్), కె. రాజు (కెమిస్ట్రీ), వి. అశోక్ రత్నం (హిస్టరీ), ఈ. రవీంద్ర (బాటనీ), సి. భాగ్యలక్ష్మి (మాథ్స్), ఈ. భాగ్యమ్మ (జువాలజీ), ఆర్. రత్నప్రభ (ఇంగ్లీష్), ఎన్. లక్ష్మన్న (కామర్స్), కె. విజయభాస్కర్ (ఎకనామిక్స్), ఆర్. రామ తులసమ్మ (రికార్డ్ అసిస్టెంట్), కాలేజీల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, పాఠశాలల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆస్థవ్యస్తంగా మారిన ఎన్టీఆర్ కాలనీ

## సమస్యలను పరిష్కరించండి -మున్సిపల్ అధికారులకు కాలనీవాసుల విజ్ఞప్తి







**తాండూరు జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు పట్టణ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 7 లో మురుగు కాలువలు, రోడ్లు సరిగా లేక అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే మున్సిపల్ అధికారులు తమ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ఎన్టీఆర్ కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం కాలనీలో పేరుకుపోయిన సమస్యలపై మున్సిపల్ ఏఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు పేర్కొంటూ తమ కాలనీలో మరుగు కాలువ లు సరిగా లేక రోడ్లపైకి మురుగునీరు ప్రవహిస్తుందని అన్నారు. అంతేకాక క్రీడా ప్రాంగణంలో మిషన్ భగీరథ ఏర్పాటు చేయడం వల్ల కాలనీలోని యువకులకు చిన్నారులకు ఆటస్థలం లేక ఇబ్బందికరంగా మారిందని అన్నారు అదేవిధంగా సరైన రోడ్ల వ్యవస్థ లేక రోడ్లపై వరద నీరు నిండుకొని రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడిందని తెలియజేశారు. వెంటనే మున్సిపల్ సంబంధిత అధికారులు స్పందించి తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందు, కాలనీ వాసులు మల్లికార్జున్ ,కాశీనాథ్ యువ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ,షఫీ ,రఘు తదితరులు ఉన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888



# ప్రభుత్వ తపనంతా మీ బంగారు భవితకోసమే

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు
- సద్వినియోగం చేసుకోండి ఉజ్వల కెరీర్ దిశగా అడుగేయండి
- లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని నిజాయితీతో శ్రమించండి
- జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలి
- మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ తపనంతా చిన్నారుల బంగారు భవిత కోసమేనని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0) లో కలెక్టర్ లక్ష్మీశ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, విద్యా శాఖమంత్రివర్యులు చిన్నారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నారని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పీటీఎం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,453 పాఠశాలల్లో దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మెగా పీటీఎంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కూడా పీటీఎం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తోందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని. మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్, ఐఏఎస్, ఐపీఎస్. ఇలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని నిజాయితీతో కష్టపడాలని సూచించారు. పాఠశాల దేవాలయం వంటిందని. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందని. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ఇప్పుడు ప్రభుత్వ బడుల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

### హరిత శోభకు గ్రీన్ పాస్‌పోర్టు

పర్యావరణ పరిరక్షణకు హరిత విస్తీర్ణం పెంపు ఎంతో ముఖ్యమైనదని. చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేందుకు, సామాజిక బాధ్యతను గుర్తు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ పాస్‌పోర్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తాను నాటిన మొక్క ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా విద్యార్థి పాయింట్లు దక్కించుకునే వినూత్న కార్యక్రమమే గ్రీన్ పాస్‌పోర్టు అని వివరించారు. ఈ పాస్‌పోర్టులో నాటిన మొక్క పేరు, ఆ మొక్క శాస్త్రీయ నామం, విద్యార్థి ఫొటో తదితర వివరాలు ఉంటాయన్నారు. ఆన్‌లైన్ మానిటరింగ్ కూడా ఉంటుందని వివరించారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి లక్షా 61 వేల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ డి.జ్యోత్స్న, భార్గవి తమ అభిప్రాయాలు పంచుకున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంలో పాఠశాల పోషించిన పాత్రను వివరించారు.

### థింక్ బిఫోర్ యూ క్లిక్

ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సైబర్ దాడులకు గురికాకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ మోసాలను తప్పించుకునేందుకు వీలుంటుందన్నారు. అదేవిధంగా తాత్కాలిక ఉత్తేజం. శాశ్వత నాశనానికి దారితీసే మాదక ద్రవ్యాలు వ్యక్తుల జీవితాలను, కుటుంబాలను ఎలా చిన్నాభిన్నం చేస్తాయనే విషయాన్ని ఈగెల్ బృందం సహాయంతో వివరించారు. డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లను ఆవిష్కరించారు.

తల్లికి వందనం: భారతీయ సంస్కృతీసంప్రదాయంలో మాతృమూర్తి ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా పీటీఎం సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లుల పాదాలను కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. మెగా పీటీఎంలో భాగంగా తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించి, వీజేతలకు బహుమతులు అందజేశారు. అమ్మ పేరిట ఓ మొక్క కార్యక్రమం ద్వారా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులు, తల్లిదండ్రులకు మొక్కలు అందించారు. పాఠశాల ప్రగతి నివేదికను ప్రధానోపాధ్యాయిని వివరించగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కలెక్టర్ లక్ష్మీశ కూడా కోలాటం ప్రదర్శనలో ఉత్సాహంగా పాలుపంచుకొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సెల్ఫీ స్టాండ్ వద్ద ఫొటో దిగారు. పాఠశాల ప్రాంగణంలో ఓ మొక్క నాటారు.

కార్యక్రమంలో డీఈవో యువీ సుబ్బారావు, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ షేక్ బాజీబీ, పాఠశాల హెచ్ఎం బి.హేమలత, ఈగెల్ సెల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెరమళ్ళ పురం బ్రిలియంట్ స్కూల్ లో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 10, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరమళ్ళపురం బ్రిలియంట్ స్కూల్ కొయ్య నాగ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉపాధ్యాయుల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల పట్ల తల్లిదండ్రులకు క్రమశిక్షణతో పాటు విద్యను నేర్పించే దీటుగా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఆయన అన్నారు అప్పుడే మీ పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన సూచించారు, ప్రతి నెల లో రెండు సార్లు తల్లిదండ్రులు స్కూల్ కు వచ్చి పిల్లలు యొక్క ఇది విధానాల కోసం అడిగి తెలుసుకోవాలని అలాగే ప్రోగ్రెస్ కార్డులో పిల్లలు మార్కులను కూడా గమనించాలని అప్పుడే ఉపాధ్యాయులు మరింత మెరుగైన విద్యను అందించే విధిగా తర్పడతారని ఆయన అన్నారు కార్యక్రమంలో. స్కూల్ యాజమాన్యం, కిరణ్, రాంబాబు, తోటి ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సత్యమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం సారె సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న తంబళ్ళపల్లి రమాదేవి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న సత్యమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన నాయకులు ఎర్రబడి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆషాఢ మాసం సందర్భంగా సత్యమ్మ తల్లి అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి విశ్రాంత ఐపీఎస్ తంబళ్ళపల్లి రవి కుమార్ మూర్తి. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్ నందిగామ నియోజకవర్గం జనసేన నాయకులు నాయిని సతీష్, వడ్డెల్లి సుధాకర్, కొమ్మవరపు నరసింహ స్వామి, తోట సాయి, సూర సత్యనారాయణ, పుప్పాల భరత్ సాయి, బండారుపల్లి సత్యనారాయణ, చలమల పురుషోత్తం, చలమల మధు, బొమ్మిశెట్టి భాస్కరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, పూరమ కాలేశ్వరరావు, కొమ్మ నరేష్, పురం శెట్టి నాగేంద్ర, తోట మణికంఠ, కొట్టే వెంకట నరసమ్మ, కొట్టే బద్రి, బోయిన శ్రీనివాస్, చలమల సౌందర్య, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్ జూలై 10)**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పట్టణం కొత్తపేట గానుగ వీధి, ఫిషర్ మెన్ కాలనీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ పాల్గొని, ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో విద్యాశాఖ మంత్రివర్యులు మాన్యశ్రీ నారా లోకేష్ బాబు గారు విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులను వివరిస్తూ, పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తెలియపరిచి, ముఖ్యంగా పేద కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని, జీవితంలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయల బృందం పెద్ద ఎత్తున పిల్లల తల్లితండ్రులు పాల్గొనడం జరిగింది

## గిరిజన గురుకుల పాఠశాలలో ఆత్మీయ సమావేశం



**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ జూలై 10):** కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లికివందనం కార్యక్రమం లో భాగంగా.... విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కుప్పం నియోజకవర్గ రామకుప్పం మండలం, గిరిజన గురుకుల పాఠశాల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంకు హాజరైనటువంటి ముఖ్య అతిథులకు విద్యార్థులు ఉపాధ్యాయులు పూలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూచదువు ఒక్కటే జ్ఞానం కాదు....జ్ఞానాన్ని బట్టి మనం జీవించే విధానం ఉంటుంది విద్యార్థి చదువుతోనే , వినయం, వివేకం , మర్యాద, సమానంతో బ్రతకటం నేర్చుకోవాలి....అప్పుడే నిన్ను సమజ్యం గుర్తిస్తుంది..ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా రామకుప్పం మండలం si, మోహన్ . MPDO లక్ష్మీ లక్ష్మీ కాంత్ AIBSS అధ్యక్షుడు రవి నాయక్ . స్కూల్ ప్రినిస్పాల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు...

## సుపరిపాలనలో తొలి అడుగు 4.1



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 10 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వ పాలనలో " సుపరిపాలనలో తొలి అడుగు 4.1" కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణ పరిధిలో ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో,పర్యటించిన టి డి పి కుటుంబ సాధికార సారధి ఇంచార్జ్ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని ఆరా తీశామన్నారు. ఈ %=దీూ% కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, రాజా హనుమంతరావు, నందిత, మేఘన, నాగలక్ష్మీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమ సందర్భంగా శాకాంబరీ అలంకరణలో శ్రీ కల్కి అమ్మ భగవాన్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 10 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని గురుపూర్ణిమ సందర్భంగా ధర్మారం పుస్కూరి రామారావు నివాసంలో శ్రీ కల్కి అమ్మ భగవాన్ ప్రతిమలను శాకాంబరీ అలంకరణలో పూజించారు పరంజ్యోతి ఆలయం ధర్మారం గ్రామంలో జ్ఞాన ప్రధాత, ముక్తి ప్రధాత, అవతార మూర్తులైన శ్రీ అమ్మభగవాన్ దివ్య పాదుకలకు సంపూర్ణ పాదుకాభిషేకం భక్తులు చేశారు ఈ సందర్భంగా పూస్కురి రామారావు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతులందరికి పంటలు బాగా పండాలని జగన్మాత శ్రీ అమ్మ పరంజ్యోతి భగవతి పద్మావతి దేవి కి కూరగాయలతో శాఖంబరి అలంకరణ చేసి లోక కళ్యాణం, ప్రజలందరికి సుభిక్షం కలగాలని వివిధ రకాల ప్రార్ధనలు చేషమని ఆయన అన్నారు శ్రీ భగవాన్ ఎప్పుడు చెబుతుంటారు ప్రార్థన ఏదయినా మార్చాగలదని కాబట్టి ఇట్టి విశేషమైన గురు పౌర్ణమి రోజున కల్కి భగవాన్ అనుగ్రహం వల్ల



తన జీవితంలో జరిగిన అనుభవాలను భక్తులకు వివరించారు. అనంతరం అమ్మ భగవాన్ కు భక్తుల తో కలిసి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మాజీ సర్పంచ్ పుస్కూరు జితేందర్ రావు, మార్కెట్ డైరెక్టర్లు ఈదుల శ్రీనివాస్, కాంపెల్లి రాజేశం, జంగ మహేందర్, గాజుల రాజు, బొమ్మగాని సతీష్ కుమార్, ఎండి రఫీ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,పాక వెంకటేష్, ఆవుల లత, కాంపెల్లి అపర్ణ, పిట్టల స్వరూప రాణి, సలాది చంద్రయ్య,తుమ్మల రాజేశం, గుమ్ముల నర్సయ్య,ఆవుల రాజేశం, రాగుల మల్లేశం, అనవేని మహేందర్, దేవి అజయ్, దేవి కిషోర్, కరాటే వేణుమాధవ్, గుమ్ముల తిరుపతి, ఎల్లాల మనోహర్ రెడ్డి, అమ్మ భగవాన్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లదివ్యాంగుల హక్కులకై మరో పోరాటానికి సిద్ధం కండి

**రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై11రిపబ్లిక్ న్యూస్** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపులో భాగంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో పోతిరెడ్డిపల్లి చౌరస్తా మంజీరా హోటల్ లో %ఎవూూ% వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్%వీవూూ% అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ %వీవూూ% జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అలాగే వివిఎస్ రాజు మాదిగ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు, పాల్గొన్నారు సమావేశ ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగులు వృద్ధులు వితంతువులు హక్కులకై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది వికలాంగులకు 6000 పింఛను వృద్ధులు వితంతువులకు 4000 పింఛను అలాగే శరీరం చర్చబడి నడవడానికి పరిస్థితిలో ఉన్న వారికి 15000 పింఛను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలోమడపటి రవికుమార్ వికలాంగుల హక్కుల రాష్ట్ర నాయకులు, మహేష్ దివ్యాంగుల హక్కుల ఇస్నాపూర్ అధ్యక్షులు, పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు ముక్క గళ్ళ కవిత మాదిగ జిల్లా అధ్యక్షురాలు, పుట్టోల్ల వెంకటేష్ మాదిగ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చా ర్జ్ , తుమ్మల యాదగిరి విహెచ్పిఎస్ నాయకులు,నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మల్లె పెల్లి శ్రీకాంత్ మాదిగ సంగారెడ్డి టౌన్ ఇంచార్జ్ కొంగేరి కృష్ణ మాదిగ, నటరాజ్ మాదిగ, మోహన్ మాదిగ ముల్లి నవీన్ మాదిగ పెంటయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి.

**ఆటో డ్రైవర్లకు సిఐ సత్యనారాయణ సూచనలు**



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూలై 10** వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సిఐ సత్యనారాయణ, ఎస్ఐ రమేష్ బాబు ఆటో డ్రైవర్లకు సూచించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణం యందు ఎస్ఐ రమేష్ బాబు మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి వాహనదారుడు సంబంధిత దృవపత్రాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.రోడ్డు నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యకు వెనుకాడబోమని సీఐ హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు 18 సంవత్సరాలు పైబడిన వాళ్లే ఆటో నడపాలని నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలన్నారు.మహిళల ప్రయాణికుల పట్ల వృద్దుల పట్ల గౌరవం చూపెట్టాలన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జులై 10( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ పథకాలను ఎత్తివేసే యోచన లో ఉందని వదంతులు వస్తున్న క్రమంలో తక్షణమే విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే " ట్రస్ట్ బ్యాంకు నిధి " అనే కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారని, ఈ ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు చదువుతూ రాణిస్తుంటే, ప్రభుత్వం ఓర్వ లేక పోతుందని, అందుకే ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే దురాలోచనతోనే పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే సహించేది లేదని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా గురు పౌర్ణమి



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల లో గురు పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక వేత్త శ్రీ బొడ్డు బోజన్న గారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాస మహర్షి జన్మించిన రోజున ఆషాఢమాసం లో వచ్చే పౌర్ణమి రోజున గురు పౌర్ణమి ని జరుపు కుంటారు అని,దీన్ని వ్యాస పౌర్ణమి అని కూడా అంటారని,ఈ రోజున గురువులకు పూజించడం,సన్మానించడం వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది అని గురువు అంటే చీకట్లో నుండి వెలుగులోకి తీసుకు వచ్చే భగవద్ స్వరూపుడు అని అన్నారు. అనంతరం పాఠశాల ఆచార్యులు,,కమిటీ సభ్యులు భోజన్న గారిని సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి శ్రీ సామన్ పెల్లి సుదర్శన్ గారు, ప్రధానాచార్యులు మరారీ సంతోష్ కుమార్, ఆచార్యులు ఉషారాణి, గాయత్రి,భారతి, సుజాత,శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షునిగా చీటి శ్రీనివాస రావు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 10 ( రిపబ్లిక్ న్యూస్)**
టీయూడబ్ల్యూజే ( ఐజెయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు బుధవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా చీటి శ్రీనివాసరావు తన ప్రత్యర్థి బంద స్వామి పై 73 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందగా, జిల్లా అధ్యక్షుడిగా చీటి శ్రీనివాసరావును ఎన్నికల పరిశీలకులు ప్రకటించారు. అలాగేప్రధాన కార్యదర్శి గా బెజ్జంకి సంపూర్ణ చారి,కోశాధికారి గా సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షులుగాగడ్డల హరికృష్ణ, అల్లె రాము, హైదర్ అలీ లు విజయం సాధించారు. వీరితోపాటు సహాయ కార్యదర్శులుగా కోరే రాజకుమార్, గుర్రపు చంద్రశేఖర్ లు, ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శిగా చింత నరేష్ లు గెలుపొందారు. ఈ కార్యవర్గంలో 17 మందిని ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెండవసారి జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందిన చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నా సహచర జర్నలిస్టులందరూ నాపై నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, జర్నలిస్టుల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు.

# కాంగ్రెస్ నాయకునికి పరామర్శ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 10( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. అభి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు కు తీవ్రంగా గాయాలవగా, ఆస్పత్రిలో శస్త్ర చికిత్స పొంది ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ఎండి. అభిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ కాంగ్రెస్ శ్రేణులు



**బోథ్ 10 జూలై (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ధనసరి అనసూయ సీతక్క గారిని వారి అధికారిక నివాసం ప్రజా భవన్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దన్నూరు బి వాగు పైనిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు, బోథ్ రెవిన్యూ డివిజన్ గురించి నేటి కేబినెట్ నోట్ లో చర్చిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ మెరుగు దాసు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి మంత్రి అడ్లూరి పరామర్శ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 10( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్ గౌడ్, మెరుగు మురళి, గంద్ర శ్రీకాంత్ రావు, వనపర్తి గిరి, ఎనగందుల నరేష్, మూగల శేఖర్ తదితరులున్నారు.

# దేశ రక్షణ నిధికి రూ. 2లక్షల విరాళం

**ఆర్బీఓఎల్ యాజమాన్యం 3వసారి అందజేత**

**ఇచ్చిన మాట ప్రకారం అందిస్తున్నాం - సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**



**తాండూరు, జూలై 10 (రిపబ్లిక్ న్యూస్)** భారత దేశ రక్షణ లో తమ వంతుగా రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో వచ్చే లాభ సాటి ఆదాయం లో కొంత పర్సంటేజ్ దేశ రక్షణ కోసం అందించాలని సంకల్పం తో సహకారం అందజేస్తున్నట్లుగా ఆర్బీఓల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యాలాల మండలం జక్కెపల్లి పరిధిలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్(ఆర్బీఓల్) ఫ్యాక్టరీ 3వ సారి దేశ రక్షణ కోసం విరాళం అందించింది. పెహెల్గాం ఉగ్రదాడి తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఆర్బీఎల్ సంస్థ తరుపున జాతీయ రక్షణ నిధి కోసం గత రెండు సార్లు సాయం అందించిన ఆర్బీఓఎల్ తాజాగా గురువారం మరోసారి విరాళం అందజేసింది. ఈ విషయాన్ని ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత నెలలో భాగంగా నే ఈ నెల రూ. 2 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. గత నెలలో ఒకసారి రూ 3 లక్షల అందించిన విషయం గుర్తు చేశారు. ఆర్బీఓఎల్ కర్మాగారం ఆధాయంలో ప్రతి నెల కొత్త వాటాను అందిస్తున్నట్టు గా తెలిపారు. తాజాగా రూ. 2లక్షలతో మొత్తం రూ. 7లక్షల విరాళం అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ డిపాజిట్లను ఫ్యాక్టరీ నుండి అందజేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి**



**బోథ్ 10 జూలై (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఈ ప్రాంత ప్రజల చిరాకాల ఆకాంక్ష నెరవేర్చాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలను తిరిగి బోథ్ కిరప్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక పర్యాటక శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి వినతి పత్రం సమర్పించారు. వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో పూర్తి వివరాలు తీసుకొని, ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తానని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాథోడ్ బాపూరావు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మెరుగు దాసు తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ హెచ్ ఎం స్కూల్ కి చేయూత

**రూ. 50 వేల సామాగ్రిని అందజేసిన రిటైర్డ్ హెచ్ ఎం హనుమప్ప**





**యాలాల జూలై 10 (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండలం అక్కంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ హెచ్ఎం హనుమప్ప రూ.50 వేలు విలువ గల కంప్యూటర్ సామాగ్రిని అందించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన ఎస్ ఎఫ్ ఎల్ హెచ్ హనుమప్ప గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం తాను బోధించిన స్కూలుకు రూ 50 వేలు విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ సామాగ్రిని అందజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం హనుమప్ప మాట్లాడుతూ ఎన్నో జ్ఞాపకాలు అందించే ఉపాధ్యాయ వృత్తిలో తన వంతు సహాయ సహకారాలు స్కూల్ కి అందజేయాలని ఉద్దేశంతో ఈ సామాగ్రిని అందజేసినట్లుగా తెలిపారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ అందజేసిన సామాగ్రిపై స్కూల్ టీచర్లు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

# పెండింగ్ బిల్లులను చెల్లించాలి .

**తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం.**

**తపస్ బలోపేతంకు కృషి చేయాలి**




**పెద్దేముల్ జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వం ఉద్యోగుల సరెండర్ బిల్లులు, డిఏ బకాయిలు బిల్లులను వెనువెంటనే చెల్లించాలని తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం పేరొన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ లో భాగంగా గురువారం పెద్దెముల్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సరెండర్ బిల్లులు, డిఏ బకాయిలు బిల్లులను పెండింగ్లో పెట్టి సకాలంలో చెల్లించడం లేదని వాటిని ఏ నెలకు ఆ నెల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతుందని అందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. అలాగే తపస్ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు
సభ్యత్వ అభియాన్ లో పెద్దెముల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాజేష్ సంతోష్, ప్రభాకర్ రావు బసవరాజ్ మహేష్ , వెంకటేష్ సంతోష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ మెడవేణి తిరుపతి తండ్రి ఇటీవల రొడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున మెడ వేణి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారుఅయన వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒడ్నాల శంకరయ్య పాలకుర్తి రాజేశం కొత్త నరసిహులు కాంపెల్లి రాజేశం కిషోర్ కంసాని ఎల్లయ్య దేవేందర్ రెడ్డి ఒరేం చిరంజీవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడము సంతోషం

**హర్షం వ్యక్తం చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**
బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లపై బిల్లులో సవరణలు చేయాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ హర్షం వ్యక్తం చేశారు ఈ నిర్ణయం బీసీ వర్గాల్లో హర్షాతిరేకాలను కలిగించిందని ఆయన అన్నారు

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుని దహనసంస్కారాలకు ఆర్థిక సహాయం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 10 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన ఆకుల రాజయ్య బుధవారం రోజున గుండెపోటుతో మృతి చెందగా ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ దహన సంస్కారాల కోసం ఐదువేల రూపాయలను పంపారు దొంగతుర్తి గ్రామ ఫౌండేషన్ సభ్యులు తమ్మడ బోయిన అంజి, మరియు గ్రామ నాయకులతో కలిసి అందజేశారు ఈ కార్యక్రమంలో ధర్మారం మండల బీసీ అజాది ఫెడరేషన్ అధ్యక్షులు ముదాం శ్రావణ్ కుమార్,వేల్పుల శంకర్, మాజీ సర్పంచ్ జుంజుపేల్లి రమేష్ , మాజీ వార్డ్ సబ్యులు అలువాల సాయి .సంతోష్,వెన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బలపనూరు గ్రామంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

### ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





**పాణ్యం10,జులై, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** స్థానిక మండలం లోని మెగా పేరెంట్స్, టీచర్, మీటింగ్ 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండలంలోని బలపనూరు గ్రామంలో విద్యార్థులతో కలిసిన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తమ్మరాజు పల్లి, మోడల్ స్కూల్, పాణ్యం లోని గవర్నమెంట్ కాలేజీ,తదితర పాఠశాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చింది. నారా లోకేష్ తీసుకువచ్చిన ఈ సంస్కరణల ద్వారా పిల్లలకు ఉత్తమమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో,ఎంపిడిఓ,మండల తహసీల్దార్,మండల నాయకులు, విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జీవితంలో..స్థిరపడాలి  తల్లిదండ్రులకు ఆసరా కావాలి

### 'వెల్దుర్తి' మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో కలెక్టర్ రంజిత్ బాషా







**కర్నూలు, ప్రతినిధి జూలై 10 (రిపబ్లిక్ న్యూస్)**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కెసి కెనాల్ కు నీటిని విడుదల చేయాలి

**నంద్యాల జూలై 10 (రిపబ్లిక్ న్యూస్) :**
ఈ సీజన్ లో వర్షాలు ముందుగా కురవడంతో రైతాంగంలో ఆశలు చిగురించి దాదాపు లక్ష ఎకరాలలో ఆరుతడి పంటలైన మినుము, మొక్కజొన్న, సోయాబీన్ ను రైతులు సాగు చేయడం జరిగిందనీ...ప్రస్తుతం పైర్లు పూత, పిందె దశకు చేరుకున్నప్పటికీ వాతావరణంలో వచ్చిన మార్పులు, వర్షాభావ పరిస్థితులలో పైర్లు వాడుపడుతున్నాయనీ ప్రభుత్వం తక్షణమే స్పందించి కెసి కెనాల్ కు వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు బెక్కం రామసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
కెసి కెనాల్ కు నీటి విడుదల చేయాలని నంద్యాల కెసి కెనాల్ కార్యనిర్వహణ అధికారిని బుధవారం సమితి కార్యవర్గ సభ్యులు రామసుబ్బారెడ్డి ఆద్వర్యంలో చిన్న రామకృష్ణారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డిలు కలిసి విన్నవించుకున్నప్పటికీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గారు " పంటలు ఎవరిని అడిగి వేసారు..జులై 15 వరకు నీళ్ళు వదలము.. ఐ ఏ బి మీటింగ్ అయిన తరువాత నిర్ణయిస్తామని" తీవ్ర నిర్లక్ష్యంతో సమాధానమిచ్చారని బెక్కం ఆవేదన వ్యక్తం చేశారు.
కెసి కెనాల్ కు నీటిని వదలకపోతే పైర్లు ఎండిపోయి రైతులకు ఒక్కొక్క ఎకరాకు నలభై వేల రూపాయలు నష్టం వస్తుందనీ...పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ ద్వారా వివిధ ప్రాజెక్టులకు నీటి విడుదల చేస్తున్న అధికారులు మరి కెసి కెనాల్ కింద ఎండిపోతున్న పైర్లు కాపాడటానికి నీటి విడుదల ఎందుకు చేయడం లేదని రామసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
కెసి కెనాల్ కు నీటి విడుదల విషయంలో జలవనరుల శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందనీ దీనికి కెసి కెనాల్ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రైతాంగ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెసి కెనాల్ అధికారుల తీరును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామనీ, అప్పటికీ స్పందించకపోతే నీటి విడుదల కోసం కెసి కెనాల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రామసుబ్బారెడ్డి ప్రకటించారు.

# నంద్యాలలో 20 వ తేదీ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

### - నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో . - వేదిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్

### -. ఈ టోర్నమెంట్ లో జాతీయస్థాయి చెస్ స్కూల్స్ టోర్నమెంట్ కు రాష్ట్ర జట్టు ఎంపిక

**నంద్యాల జూలై 10 (రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఈనెల 20వ తేదీ స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ వివరాలను ఈరోజు రామకృష్ణ డిగ్రీ కళాశాల లో జరిగిన సమావేశంలో ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, టోర్నమెంట్ చైర్మన్ హేమంత్ రెడ్డి, రాష్ట్ర చెస్ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి టోర్నమెంట్ వివరాల పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 6,8,10,12,14 ,16 సంవత్సరాల లోపు కేటగిరీలలో ఓపెన్ మరియు బాలికలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహిస్తామని, ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన వారితో జాతీయ స్థాయి చెస్ స్కూల్ టోర్నమెంట్ లో పాల్గొనే రాష్ట్ర జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు వివిధ కేటగిరీలలో బహుమతులను అదే రోజు సాయంత్రం అందజేస్తారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ లో క్రీడాకారులుగా నమోదు చేసుకున్న వారు ఈనెల 16వ తేదీ లోపు %ఔఔఔ.ఖజూ్ఘవంం.శీతీస్త్ర% వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలసి ఉంటుంది. ఇతర వివరాలకు 9010451585 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.



రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ వివరాల పత్రాలను ఆవిష్కరించిన నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, టోర్నమెంట్ చైర్మన్ హేమంత్ రెడ్డి, నిర్వాహక కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజా రమేష్.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 50,000/-జరిమాన

### మహిళలు / చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే శిక్ష తప్పదు



**నంద్యాల క్రైం, జులై 10, (రిపబ్లిక్ న్యూస్):**
ఫిర్యాది శ్రీను ముద్దాయి వివరాలు కొండబోయిన చిన్న ఎల్లయ్య తెలుగు ఎల్లయ్య, వయస్సు 49 సంవత్సరాలు ముత్యాలపాడు గ్రామం చాగలమర్రి మండలం నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామ పొలిమేరలోని లక్ష్మారెడ్డి పొలంలో ఫిర్యాదు కూతురు అయిన 4 సంవత్సరాలు వయస్సు కలిగిన చిన్న పాపం మీద ముద్దాయి అయిన కొండబోయిన చిన్న ఎల్లయ్య తెలుగు ఎల్లయ్య, అత్యాచారం చేసినాడని ఫిర్యాది ముద్దాయి పై ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి ఎస్సై ఈ మారుతి ఎఫ్ఐఆర్ నమోదు నమోదు చెయ్యడం జరిగింది. అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్స్ అయిన శ్రీ ఏ. రాజేంద్ర ఎస్డిపిఓ, ఆళ్లగడ్డ కేసు ను అన్నీ కోణాల్లో క్షుణ్ణముగా దర్యాప్తు చేసి, ముద్దాయి అయిన కొండబోయిన చిన్న ఎల్లయ్య తెలుగు ఎల్లయ్య ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపడం జరిగింది.తదనంతరం దర్యాప్తు పూర్తిచేసి కోర్ట్ నందు మొత్తముగా 22 మంది సాక్షులతో చార్జి షీట్ ఫైల్ చెయ్యడం జరిగింది. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా నిరంతర పర్యవేక్షణ, ఆళ్లగడ్డ డి.ఎస్.పి కే. ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ డి మురళీధర్ రెడ్డి ఆద్వర్యంలో చాగలమర్రి ఎస్సై బి సురేష్ పోలీసు వారు సరైన సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబందించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా, సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ కర్నూల్ వారు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 50,000/- రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించటమైనది. క్రమము తప్పకుండా సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారి ద్వారా హాజరు పరచేలా చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన డి మురళీధర్ రెడ్డి, చాగలమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సురేష్, కోర్ట్ పిసి 645 పి ఈశ్వరయ్య జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు.

# మహానంది మండలంలో ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలు





**మహానంది, జూలై 10 ,(రిపబ్లిక్ న్యూస్):-**
పాఠశాల విద్యలో కొత్త అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డీఎల్డివో శివారెడ్డి పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా తరగతుల నిర్వహణ,మధ్యాహ్న భోజనం లాంటి పలు కీలక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు.ఎంఈఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజాభివృద్ధి,పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య,పాఠశాలల అభివృద్ధి,సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు.తల్లిదండ్రులు ఆశయాలను విద్యార్థులు నెరవేర్చేలా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై దిశ నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు.అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి,విద్యార్థుల అందరితో కలిసి భోజనం చేశారు.అంతకు ముందుగా ప్రారంభంలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,తల్లిదండ్రుల ఆటపాటలు అందరిని అలరించాయి.విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు.పలువురు విద్యార్థులు తయారుచేసిన మెగా పిటిఎం 2.0 సెల్ఫీ ఫ్రేమ్ ఆసక్తిగా ఫోటోలు దిగారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ప్రిన్సిపాల్ లక్ష్మణరావు విద్యా కమిటీ చైర్మన్ ప్రభురాజు,జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మరియు ఏపీ మోడల్ స్కూల్ తో పాటు తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మండలంలోని ప్రజాప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ పాలన లో తొలి అడుగు



**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 10)**
గురువారం నాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సూపరిపాలనలో ఇంటి ఇంటి కి కార్యక్రమం ప్రారంభ సందర్భంగా ,సోమాజిలపల్లె, చిన్నంశెట్టిపల్లె, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సంవత్సరం పాలన పూర్తయిన సందర్భంగా పాలన గురించి ఇంటి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది ఇందులో శ్రీపతి హరియూనిట్ ఇంచార్జి, నారాయణ బూతు ఇంచార్జిలు సంజీవులు, 239 లో పాల్గొనడం జరిగింది, గ్రామ లీడర్స్ నాగ మల్లేష్, వెంకటసుబ్బయ్య, గోకుల వెంకటేశ్వర్లు, నరసింహులు, తిరుమలేష్ రెడ్డి, గట్లా శివ, యూనిట్ కోఆర్డి నేటర్ శ్రీపతి మహాదేవుడు, సిద్దయ్య, గోకుల వెంకట సుబ్బయ్య, మరియు గ్రామ టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహానందిలో ఘనంగా శాకంబరీ ఉత్సవం





**మహానంది, జూలై 10, రిపబ్లిక్ న్యూస్** మహానందిలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి గురువారం శాఖాంబరి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జునశర్మ, ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, తెల్లవారుజామునుండి అమ్మవారికి విశేష అభిషేకం, శాఖాలంకారం చేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచనంతో సంప్రోక్షణ చేసిన అనంతరం వివిధ రకాల కూరగాయలు, పళ్ళతో సహస్ర నామార్చన, నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. శాకాంబరీ ఉత్సవానికి బుక్కాపురం గ్రామానికి చెందిన మానుకొండికిషోర్, జయ దంపతులు, కోటి శ్రీనివాస్, శ్రావణి దంపతులు, వారణాసి రామ్మోహన్ రావు విజయలక్ష్మి దంపతుల సహకారంతో హైదరాబాద్ ఎల్ బి నగర్ మార్కెట్ వ్యాపారులు జంగారెడ్డి, జయప్రకాష్ రెడ్డి,లు ఇతర వ్యాపారులు సుమారు 2 టన్నుల కూరగాయలు, పండ్లు పంపించారని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ మధు, సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, భక్తులు పాల్గొన్నారు.

# గాజులపల్లెలో ఘనంగా మౌలాలి స్వామి ఊరేగింపు



**మహానంది, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జార్తుల సందర్భంగా గురువారం పీరు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు ఉత్సవంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. మౌలాలి స్వామి పీరు మఖానం చేరే సమయంలో ఒక్కసారిగా వేలాదిమంది హాజరయ్యారు.

# లైన్ మెన్ నరసయ్య మృతి బాధాకరం



**మహానంది, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన విద్యుత్ లైన్ మెన్ నరసయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అని మహానంది మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ళుగా విద్యుత్ శాఖలో మహానంది, బుక్కాపురం తదితర గ్రామాల్లో లైన్ మెన్ గా పని చేసిన నరసయ్య అందరి మన్ననలు పొందారు అని కొనియాడారు. నరసయ్య మృతి పట్ల మండలంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి





**మహానంది, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):**విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని వివేకానంద పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చల్లా రాముడు తెలిపారు. మహానంది లోని వివేకానంద పాఠశాలలో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాముడు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అందిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రుక్మాంగధర్ రెడ్డి, ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి ,మహానంది ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి భవనాశి ఎల్లయ్య, అంగన్ వాడీ కార్యకర్త పుష్పాలత, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం విడి
# విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చెయ్యండి

**దౌలాపూర్ గ్రామ రైతుల ఆవేదన**

**విత్తనాలు వేసే సమయం**

**15 బోర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేత**

**యాలాల జూలై 10 (రిపబ్లిక్ న్యూస్)**
విత్తనాలు వేసే సమయంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వేడి ట్రాన్స్ఫారం నుంచి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చెయ్యండి అని దౌలాపూర్ గ్రామస్తులు తమ ఆవేదనను వెల్లబుచుతున్నారు. యాలాల మండలం దౌలాపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రిందట సబ్ స్టేషన్ లో పనిచేసే ఉద్యోగి సహాయకుడు గ్రామానికి చెందిన ట్రాన్స్ఫారం లో విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యుత్ తీగలను దొంగతనం చేసిన విషయము తెలిసిందే. ఈ విద్యుత్ తీగపై ఆరా తీసిన పోలీసులు విద్యుత్ అధికారులు అట్టి వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. అయితే ఇది ఇలా ఉండగా దీనికోసం గత నాలుగు రోజులుగా విద్యుత్ ట్రాన్స్ఫారం సరఫరాను నిలిపివేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న 15 బోర్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు విత్తనాలు వేసే సమయంలో నీళ్లు లేక ఇబ్బందికి గురవుతున్నారు.





అలాగే విద్యుత్ వైర్లు కూడా పొలాలలో అలాగే ఉండిపోయాయి. దీంతో గ్రామస్తులు ఇట్టి విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఫలితం లేకపోయింది అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ తీగల వల్ల ఇబ్బంది ఏర్పడడం






ఒకవైపు అయితే బోర్లకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో మొలకలు వచ్చే ఈ సమయంలో నీరు అందక చాలా ఇబ్బందికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అయినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు చేపట్టి ట్రాన్స్ఫారం నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి,

## "బుద్ధిని తల నరికిన ఉన్మాద దుర్ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి :పీలేరు ప్రజా సంఘాలు డిమాండ్

చిత్తూర్ జిల్లా ప్రతినిధి 9 జులై ( రేబ్లిక్ న్యూస్ ):
తథాగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,కుల వివక్షతో బౌద్ధులను అవమానించి - దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని పీలేరులో ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నేడు పీలేరు పట్టణంలో ఏఐటీయూసీ కార్యాలయం లో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య అధ్యక్షతన పీలేరు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ యాదవ్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య,మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, సిపిఐ నాయకులు టిఎల్ వెంకటేష్, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు ఎన్. సుధాకర్ బాబు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ,రాష్ట్ర గిరిజన సమైక్య జిల్లా కన్వీనర్ కిల్లా విజయ్ కుమార్, %చీూఖ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృతేజ , ఏఐటీయూసీ నాయకులు నరసింహులు ,బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశా వలిలు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ



నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల -మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, బుద్ధుని తల నరికిన ఉన్మాదంపై నరోద్దుకు సంబంధం లేకుండా శాంతియుతంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనై గుండెపోటు రావడంతో కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామిక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పిటిఎం శివప్రసాద్ కు కోలార్ ఆసుపత్రి నందు అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. శివ ప్రసాద్ అనారోగ్య



సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు. అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికొదిలేసి, తన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని ,ఏ జిల్లాలోనూ లేని అప్రజాస్వామిక విధానాలు ఇక్కడ అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుండడంతో ఎస్పీ అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించినందుకు దళితులపై ఆయన ఆగ్రహం పెంచుకొని , బౌద్ధ విశ్వాసులపై స్థానిక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు కట్టించి భౌతికంగా హింసించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. "లేనిపక్షంలో త్వరలో జరిగే ఛలో మదనపల్లె కార్యక్రమానికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వీరు తెలియజేశారు". ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు చీకటి పల్లి రామాంజులు, అమృతపురి శ్రీనివాసులు ,ఎర్రబల్లి మల్లికార్జున, నాగేశ్వరరావు, మద్దెల రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కప్పట్రాళ్ల గ్రామంలో మొక్కల పంపిణీ...

## కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ దత్తపుత్రుడు ..శ్రీ ఆకే రవికృష్ణ ఐజి ఐపీఎస్

**దేవనకొండ జూలై 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన మెగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల (మెగా పిటిమ్) ఆత్మీయ సమావేశమునకు ముఖ్య అతిథులుగా శ్రీ ఆకే రవికృష్ణ ఐజి ఐపీఎస్ ఈగల్ (కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు) గారు, శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఎస్పీ , ఆంధ్రరాష్ట్ర వైసిపి వాలంటీర్స్ వింగ్ సంయుక్త కార్యదర్శి దివాకర్ నాయుడు అధ్యక్షతన మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆకే రవికృష్ణ ఐజి ఐపీఎస్ ఈగల్ (కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు) మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు అధిరోదించాలని చెడు అలవాట్లలో తప్పు ద్రోవ పట్టకూడదని పదవ తరగతిలో 100% ఫలితాలను సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు, తన తండ్రి శ్రీ ఆకేపల్లి రాజు గారి జ్ఞాపకార్థం 10 మరియు 9వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ ఇచ్చి ప్రోత్సహించడం జరిగినది. కప్పట్రాళ్ల గ్రామం నుండి విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు కావాలని మరెన్నో సాధించాలని కోరారు. గ్రామంలోని ప్రజలందరూ మద్యపానానికి దూరం జోలికి పోకుండా పిల్లల భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు . విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యాన్ని సాధించడానికి







నిరంతరం కృషి చేసి విజయం సాధించాలని సూచించారు.వైఎస్ఆర్ సీపీ నాయకుడు దివాకర్ నాయుడు, మాట్లాడుతూ గ్రామంలో కక్షలకు తావు లేకుండా ప్రజలందరూ మంచిగా వ్యవసాయం చేసుకుంటూ పిల్లల్ని బాగా చదివించుకుని ఉద్యోగస్తులుగా రూపుదిద్దుకోవాలని కోరారు. సే ట్రీస్ (స్వచ్ఛంద సేవా సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పండ్లు పండ్ల మొక్కల పంపిణీ సే ట్రీస్ మరియు నవ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దేవనకొండ మండలంలోని రైతులకు పండ్ల మొక్కలను శ్రీ ఆకే రవి కృష్ణ గారి చేతుల మీద ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మొక్కల పంపిణి కప్పట్రాల గ్రామంలో ప్రారంభించి ఇప్పుడు మండలమంతా పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు శ్రీ ఆకే రవి కృష్ణ గారు తెలిపారు. రైతులకు ఇది మంచి అవకాశం అని తెలిపారు. కప్పట్రాళ్ళ గ్రామానికి సే ట్రీస్ సహకారం మరువలేనిదనిశ్రీ ఆకే రవి కృష్ణ ఐపీఎస్ గారు తెలిపారు. అనంతరం సే ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేశారు. గ్రామంలోని చాకలి రామలింగడు పొలం దగ్గర సే ట్రీస్ ఏర్పాటుచేసిన బయోగ్యాస్ యూనిట్ని శ్రీ ఆకే రవి కృష్ణ ఐపీఎస్ గారు మరియు కర్నూలు జిల్లా ఎస్పీ కర్నూలు విక్రాంత్ పాటిల్ గారు ప్రారంభించారు. అనంతరం సే ట్రీస్ ద్వారా నాటిన బత్తాయి, మామిడి పండ్ల తోటలను పరిశీలించారు. ఆకే రవికృష్ణ ఐజి ఐపీఎస్ఈగల్ (కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు) ,విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ , వెంకట రామయ్యడిఎస్పి పత్తికొండ ,వంశీనాథ్ సిఐ దేవనకొండ శ్రీమతి ప్రశాంతి గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే గారి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ ,కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు జయశ్రీ రెడ్డి గార్ల 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో వారికి శుభాకాంక్షలు తెలిపి కేకును కట్ చేయించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో వారి కూతురు బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి గారు,కల్హేర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ భాను,బీసీ సెల్ అధ్యక్షులు సుధాకర్, వెంకటేష్, సంగమేశ్వర్, సుధాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.



## ఈ నెల 12వ తేదీన నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖే నియోజకవర్గంలోని ప్రతి మండలం యొక్క మరియు ప్రతి గ్రామాల యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తేదీ:12-7-2025 శనివారం నాడు ఉదయం 10 గంటలకు సాయిబాబా ఫంక్షన్ హాల్ నారాయణాఖేడ్ నందు నిర్వహించడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, మహిళా నాయకులు మరియు యూత్ కాంగ్రెస్,%చీూఖ×% నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి.



## కూకట్ పల్లి - కల్తీ కల్లు బాధితులను నిమ్స్ లో బాధితులను పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై11రిపబ్లిక్ న్యూస్** కూకట్పల్లి - కల్తీ కల్లు బాధితులను నిమ్స్ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. 31 మంది నిమ్స్ చికిత్స పొందుతున్నారన్నారు. అందరూ స్టేబుల్గా ఉన్నారన్నారు. ఒక నలుగురికి డయాలసిస్ చేస్తున్నారన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడండి:జిల్లా కలెక్టర్




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్సంగారెడ్డి జిల్లా కేంద్రంలో యూరియా కొరత లేకుండా చూడాలని కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు ఆదేశించారు.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ పట్టా పాతు పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు చూడాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ కలెక్టర్,డిప్యూటీ తహశీల్దార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్**
. సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ నియోజకవర్గంజహీరాబాద్ నిమ్జ్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజు రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సతీశ్, డ్రైవర్ దుర్గయ్యలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. భూ పరిహార ఫైల్ కోసం రూ. 65 వేలు డిమాండ్ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. డ్రైవర్ దుర్గయ్య మరో అభ్యర్థి పనికి రూ. లక్ష డిమాండ్ చేశాడు. ముగ్గురిని అరెస్ట్ చేశారు.